

రాయలసీమ దరువు

APTEL/26/A7874

www.rayalaseemadaruvu.com

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

నూతనంగా వెలువడుతున్న 'రాయలసీమ దరువు' తెలుగు దినపత్రికలో పని చేయుటకు విలేకరులు కావలెను.

చట్టాలపై అవగాహన ఉండి రాజకీయ విశ్లేషణ, సమస్యల పట్ల అవగాహన, వినూత్న శైలిలో వార్తలు రాయగలిగే వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి

94940 39030
85010 70080

ప్రచురణ : శ్రీ సత్యసాయి /అనంతపురం | ఎడిటర్ : ఎనుముల కుల్లాయప్ప | శనివారం 24 అక్టోబర్ 2026 | సంపుటి : 01, సంచిక : 33 | పేజీలు : 04, వెల రూ.2

ఎన్ని ఫిర్యాదులు చేసినా ఎన్నికల కమిషన్‌కు చీమ కుట్టినట్టు కూడా లేదు

- పోలీస్ వ్యవస్థ నీచంగా తయారైంది
- ఎమ్మెల్యే ఆది, బీటెక్ రవి, పుత్తా నరసింహారెడ్డి గాంధేయవాదులా... అందుకే అక్కడ ఉంచారా?
- తీవ్రస్థాయిలో మండిపడ్డ కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ అత్యంత నీచంగా తయారైందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి మండిపడ్డారు. నామినేషన్లు వేయడానికి వచ్చిన వైఎస్సార్‌సీపీ మహిళా అభ్యర్థులపై టీడీపీ గూండాలు రాళ్లు, బీరు బాటిళ్లు విసిరారని.. నామినేషన్ కేంద్రం గేటు వద్ద గంటసేపు తమ అభ్యర్థులు నిలబడినా పోలీసులు వారితో నామినేషన్ వేయించలేక పోయారన్నారు. ఆ అల్లరి మూకలు, రౌడీలు రాకముందే 7.30 గంటలకే నామినేషన్ కేంద్రంలోకి వెళ్లి మిగతా 2లో

రెబల్స్ సమస్యను పరిష్కరించి,

సమన్వయంతో ముందుకెళ్లాలి

- ముగిసిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ సమావేశం
- చంద్రబాబు నివాసంలో జరిగిన సమావేశం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ ముగిసింది.
- స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో చర్చలు
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ ముగిసింది.
- అమరావతిలోని సీఎం నివాసంలో సుమారు అరగంట పాటు సాగిన ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల తాజా పరిణామాలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల సర్దుబాటుపై ప్రధానంగా చర్చించారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడితో ఉపముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ ముగిసింది. అమరావతిలోని సీఎం నివాసంలో సుమారు అరగంట పాటు సాగిన ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల తాజా పరిణామాలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ మిగతా 2లో

తంబళ్లపల్లెలో జనసేన కార్యాలయంపై వైసీపీ దాడి అత్యంత హేయం



- అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలో జనసేన కార్యాలయంపై దాడి
- స్థానిక ఎన్నికల నామినేషన్ల వేళ వైసీపీ గూండాల పనేనని ఆరోపణ
- గెలవలేమనే వైసీపీ హింసకు పాల్పడుతోందన్న నాదెండ్ల మనోహర్
- దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ మిగతా 2లో

కాక్రోచ్ పార్టీకి ఎప్పటికీ మద్దతు ఇవ్వబోం.. వారి ఎజెండా వేరు

- సీజేపీకి మద్దతు ఇవ్వబోమన్న అన్నామలై
- ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉందని స్పష్టీకరణ
- చట్ట ప్రకారమే అరెస్టులు జరగాలని డిమాండ్
- దేశభక్తిపై తనకు ఎవరూ పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని వ్యాఖ్య
- మోదీని ప్రశంసిస్తూనే తప్పులను ప్రశ్నిస్తానని వెల్లడి



కాక్రోచ్ జనతా పార్టీకి (సీజేపీ) తాము ఎప్పటికీ మద్దతు ఇవ్వబోమని తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై స్పష్టం చేశారు. మిగతా 2లో

భారత్‌తో కలిసి పని చేయండి

- పోలాండ్ కంపెనీలకు ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం
- పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ తో భేటీ
- కీలక రంగాల్లో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని నిర్ణయం



న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న అస్థిరత, భౌగోళిక రాజకీయాల్లో మార్పుల నేపథ్యంలో రక్షణ, అంతరిక్షం, అణుశక్తి రంగాల్లో సంబంధాలను బలోపేతం చేసుకోవాలని భారత్, పోలాండ్ నిర్ణయించుకున్నాయి. ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మిగతా 2లో

'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం. విద్రోహులను తరిమికొడదాం'



- 1న రాంచందర్ రావు పాదయాత్ర
- కాంగ్రెస్, ఇండికూటమి ప్రచారాన్ని తిప్పికొట్టేలా కార్యాచరణ
- బీజేపీ ముఖ్య నేతల సమావేశంలో నిర్ణయాలు
- సర్ ప్రక్రియతోపాటు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఇతర అంశాలపై కాంగ్రెస్, ఇండి కూటమి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని రాష్ట్ర బీజేపీ నిర్ణయించింది.

సర్ ప్రక్రియతోపాటు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఇతర అంశాలపై కాంగ్రెస్, ఇండి కూటమి చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని రాష్ట్ర బీజేపీ నిర్ణయించింది. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. మిగతా 2లో

- పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానం, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకుంటామని వెల్లడి
- హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించినట్లు ప్రకటన
- నేరాల నియంత్రణకు హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాల ఏర్పాటు
- సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని సీఎం వెల్లడి
- దక్షిణాది రాష్ట్రాల పోలీసు బలగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.
- రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా పోలీసులు పరస్పరం సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు.
- హైదరాబాద్‌లోని 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' (ఐసీసీసీ)లో శుక్రవారం జరిగిన దక్షిణ ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఎస్ఆర్‌పీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు.
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రతినిధులు, కేంద్ర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య

సమన్వయం పెంచాలి

తుమ్మిడిహెట్టి బ్యారేజీపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



దక్షిణాది రాష్ట్రాల పోలీసు బలగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా పోలీసులు పరస్పరం సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్ లోని 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' (ఐసీసీసీ)లో శుక్రవారం జరిగిన దక్షిణ ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఎస్ఆర్‌పీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రతినిధులు, కేంద్ర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు మిగతా 2లో

స్థానిక ఎన్నికలను అడ్డుకోవడమే జగన్ అజెండా



- రాష్ట్రాభివృద్ధికి జగనే అడ్డంకి: ప్రభుత్వ విప్ బొండా ఉమ
- స్థానిక ఎన్నికలను ఆపేందుకు వైసీపీ 59 కేసులు వేసిందని ఆరోపణ
- 2021లో దౌర్జన్యాలతో 24% ఏకగ్రీవాలు చేసుకున్నారని వ్యాఖ్య
- కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తోందని స్పష్టీకరణ
- 2024లోనే వైసీపీ పతనం మొదలైందని, స్థానిక ఎన్నికలతో భూస్థాపితం ఖాయమని జోస్యం

స్థానిక ఎన్నికలను అడ్డుకోవడానికి వైసీపీ ప్రయత్నిస్తోందని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర్ రావు ఆరోపించారు. అందుకే పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డి, నగరిలో రోజా అరాచకాలు సృష్టించారన్నారు. ఎన్నికలను అడ్డుకోవడానికే గొడ్డలి పార్టీ 59 కేసులు పెట్టిందని నిందించారు. సంద్యాలలో కౌన్సిలర్ అభ్యర్థిగా నాగమణి సంతకాలు పెట్టి విత్‌డ్రా చేసుకుంటే దానిని వక్రీకరిస్తున్నారని మిగతా 2లో

2028లోపు చంపేస్తాం..

నరికేస్తామంటూ బెదిరిస్తున్నారు

స్థానిక ఎన్నికల్లో వైసీపీ దౌర్జన్యాలపై ఏపీ ఎస్ఈసీకి వర్లరామయ్య ఫిర్యాదు

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో జరుగుతున్న అన్యాయాలపై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ వర్ల రామయ్య (శుక్రవారం) ఫిర్యాదు చేశారు.
- ఈ ఎన్నికలను అడ్డుకునేందుకు హైకోర్టు, సుప్రీంకోర్టులకు వెళ్లిన వైసీపీ నేతలకు చుక్కెదురైందని అన్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో జరుగుతున్న అన్యాయాలపై తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ వర్ల రామయ్య (శుక్రవారం) ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలను అడ్డుకునేందుకు హైకోర్టు, మిగతా 2లో

దేశ రాజకీయాల్లో కేసీఆర్ చక్రం తిప్పే రోజులు వస్తున్నాయి



- దేశ రాజకీయాల్లో కేసీఆర్ కీలకమయ్యే రోజులు వస్తున్నాయని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి పాలన తాత్కాలికమేనని, త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ధీమా
- కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని జోస్యం

దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, మిగతా 2లో

చంద్రబాబుకు ప్రజలంటే భయం..

అందుకే ఎన్నికల్లో అక్రమాలు

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు: చంద్రబాబుపై జగన్ ఫైర్

- నామినేషన్ కేంద్రాల్లో వైసీపీ అభ్యర్థులపై దాడులు చేశారన్న జగన్
- వైసీపీ నేతలను గృహ నిర్బంధం చేస్తున్నారని మండిపాటు
- సుప్రీంకోర్టు ఆదేశాల తర్వాత కూడా ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదని విమర్శ



ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. మిగతా 2లో

కాక్రోచ్ పార్టీకి ఎప్పటికీ మద్దతు ఇవ్వబోం.. వారి ఎజెండా వేరు

ఆ పార్టీ ఎజెండా వేరని, తమ లక్ష్యాలు వేరని చెప్పారు. అయితే ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీకి పోరాడే హక్కు ఉంటుందని పేర్కొన్నారు. సీజేపీ నిరసనకారులపై ఢిల్లీ పోలీసులు తీసుకున్న చర్యలను ప్రశ్నించిన మరుసటి రోజే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.గురువారం తన 'వీ ది లీడర్స్' వేదిక నిర్వహించిన కార్యక్రమంలో అన్నామలై మాట్లాడారు. సీజేపీ నిరసనకారులు చట్టాన్ని ఉల్లంఘించి ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగానీ కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించకూడదన్నారు. దేశ సార్వభౌమత్వానికి ముప్పు ఉంటే నిఘా సంస్థలు 'ఐబీ', 'రా' ద్వారా విచారణ జరిపి చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. సోషల్ మీడియాలో అనవసర భయాలు సృష్టించవద్దని హితవు పలికారు.దేశభక్తి గురించి తనకు ఎవరూ పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదని అన్నామలై అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో పనిచేసిన అనుభవం తనకు ఉందని, భారత ఐక్యత, సార్వభౌమత్వం గురించి తనకు తెలుసని పేర్కొన్నారు. అదే సమయంలో ఎన్నికల సంఘం, సుప్రీంకోర్టు వంటి ప్రజాస్వామ్య సంస్థలపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలను అంగీకరించలేమని స్పష్టం చేశారు.ప్రధాని నరేంద్ర మోదీ మంచి పనులు చేస్తున్నారని ప్రశంసించిన అన్నామలై.. ఆయనకు మద్దతు ఇస్తూనే తప్పుగా అనిపించిన అంశాలను ప్రశ్నిస్తామని చెప్పారు. ప్రభుత్వాన్ని విమర్శించినంత మాత్రాన దేశ వ్యతిరేకులుగా చిత్రీకరించకూడదని పేర్కొన్నారు.

భారత్‌తో కలిసి పని చేయండి

మరింత ముందుకు తీసుకెళ్లాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ, పోలాండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ అంగీకారానికి వచ్చారు. ఇరువురు నేతలు గురువారం ఢిల్లీలో సమావేశమయ్యారు. భారత్, పోలాండ్ సంబంధాల్లో పురోగతిపై చర్చించారు. అంతర్జాతీయ పరిణామాలపై అభిప్రాయాలు పంచుకున్నారు. డొనాల్డ్ టస్క్ తో భేటీ అనంతరం మోదీ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలనను తమ రెండు దేశాలు సంపూర్ణంగా విశ్వసిస్తున్నాయని తెలిపారు. ఉక్రెయిన్‌తోపాటు పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు జరిగే ప్రతి ప్రయత్నానికీ మద్దతు ఇస్తున్నామని తెలియజేశారు. భారత్, పోలాండ్ మధ్య రక్షణ, అంతరిక్షం, అణుశక్తి రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసు కోవాలని నిర్ణయించామని చెప్పారు. ఆయా వ్యూహాత్మక రంగాలన్నింటిలోనూ భారత్‌తో కలిసి పనిచేయాలని, అభివృద్ధి, ఉత్పత్తిలో పాలుపంచుకోవాలని పోలాండ్ కంపెనీలను మోదీ ఆహ్వానించారు. కీలక ఖనిజాలు, బొగ్గుతో సహజ వాయువు ఉత్పత్తిలో పోలాండ్ నైపుణ్యాన్ని ఉపయోగించుకుంటామని వివరించారు. భారత్, పోలాండ్ దేశాల మధ్య స్నేహం కేవలం దౌత్య సంబంధాలపైనే కాకుండా.. మానవత్వం, కరుణ అనే ఉమ్మడి వారసత్వంపై ఆధారపడి ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జామ్‌నగర్, కొల్హాపూర్ రాజ కుటుంబాలు వేలాది మంది పోలాండ్ పిల్లలకు, కుటుంబాలకు భారతదేశంలో ఆశ్రయం కల్పించాయని గుర్తుచేశారు. 2022లో ఉక్రెయిన్ నుంచి భారత విద్యార్థులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి రావడానికి పోలాండ్ సహకారం అందించిందని అన్నారు. మానవతా స్ఫూర్తిని చాటుకుందని కొనియాడారు. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఆర్థిక సంబంధాల గురించి మోదీ ప్రస్తావించారు. ప్రపంచం ప్రస్తుతం అనిశ్చితిని ఎదుర్కొంటోందని చెప్పారు. ఇలాంటి సమయంలో కూడా భారత్, పోలాండ్ దేశాలు వృద్ధి, సాంకేతికత, ఆవిష్కరణలకు ముఖ్యమైన కేంద్రాలుగా ఎదుగుతున్నాయని హర్షం వ్యక్తంచేశారు..

'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం. విద్రోహులను తరిమికొడదాం'

'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం. విద్రోహులను తరిమికొడదాం' అనే నినాదంతో ప్రజ ల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. విపక్షాల ప్రచారాన్ని ఎండగడుతూ వివిధ రూపాల్లో నిరసనలు, అవగాహన కార్యక్రమాలు చేప ట్టాలని తీర్మానించింది. ఇందులో భాగంగా నవంబర్ 1న హైద రాబాద్‌లో బీజేపీ అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఆధ్వర్యంలో మహా పాదయాత్ర, దాని ముగింపుగా బహిరంగసభ నిర్వహించనున్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రాంచందర్‌రావు అధ్యక్షతన జరిగిన ముఖ్యనేతల సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. శుక్రవారం నుంచి నవంబర్ 3 వరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు, ప్రజలను చైతన్యపరిచేలా అవగా హన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు రాంచందర్ రావు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుపుతున్న ప్రచారానికి విదేశాల నుంచి నిధు లు వస్తున్న తీరు, కొన్ని వర్గాలు కావాలనే పనిగట్టుకుని పదేపదే తప్పుడు ప్రచారాన్ని చేయడాన్ని, వీటి వెనక ఉన్న శక్తులు, వాటి ఉద్దేశా లను ప్రజలకు వివరించనున్నట్టు 'సాక్షికి రాంచందర్‌రావు తెలి పారు. సమావేశంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీలు డీకే అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎం.రఘునందన్ రావు, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, కొమరయ్య, పాల్గొన్నారు.3న కరీంనగర్‌లో ర్యాలీ: 'వచ్చే నెల 1న హైదరాబాద్‌లో, 3న కరీంనగర్‌లో 10 వేల మందితో ర్యాలీ నిర్వహిస్తాం. కరీంనగర్ ర్యాలీలో బీజేపీ ప్రధానకార్యదర్శి, కేంద్రమాజీ మంత్రి స్మృతి ఇరానీ పాల్గొంటారు' అని బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి డా.ఎన్. గౌతంరావు తెలిపారు. హైదరాబాద్, ఇతర నగరాలతో పాటు అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోని కళాశాలల్లోనూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు

స్థానిక ఎన్నికలను అడ్డుకోవడమే జగన్ అజెండా

ఎమ్మెల్యే ఆరోపించారు.2014 మున్సిపల్ ఎన్నికల్లో కేవలం1 శాతం మాత్రమే ఏకగ్రీవాలు జరిగితే.. 2021లో జగన్ దౌర్జన్యాలు చేసి 21 శాతం ఏకగ్రీవాలు చేసుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. సొంత బాబాయిని చంపి రక్తచరిత్రను రాయించిన నీచ చరిత్ర జగన్ రెడ్డిదని ధ్వజమెత్తారు. వైసీపీకి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులు కూడా లేరని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో వైసీపీ అడ్రస్ కూడా గల్లంతవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 85 శాతం హామీలను ఎగ్గొట్టిన జగన్ పార్టీ.. 2029 ఎన్నికల్లో భూస్థాపితం అవుతుందని ఎమ్మెల్యే బొండా పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధిని, స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవడమే వైసీపీ అధినేత జగన్ ఏకైక అజెండా అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ధ్వజమెత్తారు. ఓటమి భయంతోనే జగన్ 'క్రిమినల్ లిటిగెంట్'గా మారి, న్యాయస్థానాలను అడ్డుపెట్టుకుని ఎన్నికలను నిలిపివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలను ఆపేందుకు వైసీపీ 59 కేసులు వేసిందని ఆరోపించారు. శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.స్థానిక సంస్థలకు 16వ ఆర్థిక సంఘం నుంచి అందాల్సిన సుమారు రూ. 12,500 కోట్ల నిధులను రాకుండా చేయడమే జగన్ కుట్ర అని బొండా ఉమ మండిపడ్డారు. "నేడు ఎన్నికలు జరిగితే వైసీపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయం. అందుకే నామినేషన్ల ప్రక్రియ మొదలైన నాటి నుంచే దౌర్జన్యాలకు తెరలేపారు. పుంగనూరు, తిరుపతి, నగరి, రాయచోటి వంటి ప్రాంతాల్లో వాహనాలను తగలబెట్టడం, రాళ్లు, కర్రలతో దాడులు చేయడం వంటి అరాచకాలకు పాల్పడ్డారు. దీనికి సంబంధించిన వీడియో ఆధారాలు కూడా స్పష్టంగా ఉన్నాయి" అని ఆయన పేర్కొన్నారు. 2021 స్థానిక ఎన్నికల్లో వైసీపీ బెదిరింపులు, కిడ్నాపులు, హత్యాయత్నాలతో 24 శాతం స్థానాలను బలవంతంగా ఏకగ్రీవం చేసుకుందని బొండా ఉమ గుర్తుచేశారు. "పుంగనూరులో 85 స్థానాలకు గానూ 84, మాచర్లలో 77 స్థానాలకు గానూ 74 స్థానాలను ఏకగ్రీవం చేసుకున్న నీచ చరిత్ర జగన్‌ది. 2014లో చంద్రబాబు హయాంలో కేవలం 1 శాతం మాత్రమే ఏకగ్రీవమయ్యాయి. దొంగే దొంగ అన్నట్లుగా, తను చేసిన అరాచకాలను ఇతరులపై నెట్టే ప్రయత్నం జగన్ చేస్తున్నారు" అని విమర్శించారు.సొంత బాబాయిని హత్య చేయించి, 'నారాసుర రక్తచరిత్ర' పేరిట దుష్ప్రచారం చేసిన వ్యక్తి జగన్ అని, గతంలో ఇచ్చిన హామీల్లో 85 శాతం అమలు చేయకుండా ఇప్పుడు అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ 27 నెలల్లో రూ. 1,60,000 కోట్లను సంక్షేమానికి ఖర్చు చేస్తూ, ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటోందని అన్నారు. స్థానిక ఎన్నికల్లో పరాజయం తప్పదనే భయంతోనే జగన్ అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, 2024లోనే వైసీపీ పతనం ప్రారంభమైందని, స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగితే ఆ పార్టీ భూస్థాపితం కావడం ఖాయమని బొండా ఉమ జోస్యం చెప్పారు.

ఎన్ని ఫిర్యాదులు చేసినా ఎన్నికల కమిషన్‌కు చీమ కుట్టినట్లు కూడా లేదు

క్యూలో నిల్చునేందుకు తమ అభ్యర్థులు వస్తే పోలీసులు వారిని అడ్డుకుని అరెస్ట్ చేయడమేంటని ప్రశ్నించారు. '11 గంటలకే నామినేషన్ కేంద్రంలోకి వెళ్లాలని ఎన్నికల కమిషన్ చెప్పిందా?, ఓటు వేసేందుకు గంట ముందే వెళ్లి క్యూలో ఉంటాం కదా? ఇప్పుడు కూడా అలా వెళ్తే ఏమవుతుంది? దీనిని కుట్రకాక ఏమంటారునామినేషన్లు వేసే సమయానికి టీడీపీ గూండాలు, రౌడీలు వందల సంఖ్యలో వచ్చి నామినేషన్ కేంద్రం చుట్టూ తిష్ట వేస్తున్నారు. వాళ్లు వచ్చేవరకూ పోలీసులు మమ్మల్ని లోపలికి అనుమతించరు. ఆ అల్లరి గుంపులు వచ్చిన తర్వాత మా అభ్యర్థులను పంపిస్తే నామినేషన్ పేపర్లు చించేసి, దాడులు చేస్తున్నారు. పోలీసులు వాళ్లను నియంత్రించరు. 144 సెక్షన్, 30 యాక్టు, ముందస్తు అరెస్ట్‌లు అన్నీ వైఎస్సార్‌సీపీ నాయకులకే తప్ప టీడీపీ వారికి కాదు' అని అవినాష్‌రెడ్డి మండిపడ్డారు. ఇరిగేషన్ కార్యాలయం వద్ద చెట్లపై రాళ్లు, బీరు బాటిళ్లతో అరాచక మూకలు కాచుకుని కూర్చున్నాయన్నారు. ఎన్ని ఫిర్యాదులు చేస్తున్నా ఎన్నికల కమిషన్‌కు చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద రాళ్లు, కంకర, రాడ్లు పట్టుకుని 50 మంది చొప్పున రౌడీలు ఉన్నారని, పోలీసులు వారికి రక్షణ కల్పిస్తున్నారన్నారు. నామినేషన్లు వేయకుండా పోలీసులే అడ్డుకుంటున్నారని, ఒకవేళ పోలీసులను దాటుకుని లోపలికి వెళ్తే టీడీపీ నాయకులు తమ వారిపై దాడులు చేస్తున్నారన్నారు.

తంబళ్లపల్లెలో జనసేన కార్యాలయంపై వైసీపీ దాడి అత్యంత హేయం

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లెలో జనసేన పార్టీ కార్యాలయంపై వైసీపీ శ్రేణులు దాడికి పాల్పడ్డాయని, దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి, జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ వైర్మన్ నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా ఈ దాడి జరగడం అత్యంత హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. ఓటమి భయంతోనే వైసీపీ హింసకు పాల్పడుతోందని, రాష్ట్రంలో అశాంతి సృష్టించాలని చూస్తోందని ఆయన ఆరోపించారు.తంబళ్లపల్లెలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు దాఖలు చేయడానికి వెళుతున్న జనసేన నాయకులు, కార్యకర్తలను వైసీపీ శ్రేణులు కవ్వించి దాడులకు తెగబడ్డాయని నాదెండ్ల మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీడీవో కార్యాలయం సమీపంలోని జనసేన కార్యాలయాన్ని ధ్వంసం చేయడమే కాకుండా, కొన్ని వాహనాలను కూడా నాశనం చేశారని, అడ్డు వచ్చిన వారిపై మారణాయుధాలతో దాడి చేశారని ఆయన ఆరోపించారు."రాష్ట్రంలో అలజడులు, గొడవలు సృష్టించి స్థానిక సంస్థల ఎన్నికలను నిలిపివేయాలనే దురుద్దేశంతోనే వైసీపీ ఈ దుశ్చర్యలకు పాల్పడుతోంది. ఎన్నికల్లో గెలవలేమని స్పష్టంగా అర్థం కావడంతోనే హింస మార్గాన్ని ఎంచుకుంది" అని మనోహర్ విమర్శించారు. జనసేన ఇలాంటి గూండా చర్యలను చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు.ఈ ఘటనను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తీవ్రంగా పరిగణించి, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం పెంచాలి

ఈ సమావేశానికి హాజరయ్యారు. దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత పోలీసు అధికారులపై ఉందని సీఎం పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో పోలీసింగ్ విధానాల్లోనూ నిరంతర సంస్కరణలు అవసరమని రేవంత్‌రెడ్డి అన్నారు. పోలీసులకు కేటాయించే నిధులను ఖర్చుగా కాకుండా మెరుగైన సమాజ నిర్మాణానికి, ప్రజల భద్రతకు చేసే పెట్టుబడిగా చూడాలని చెప్పారు. ప్రజలు సమర్థంగా పనిచేసే, నైతిక విలువలను పాటించే, పక్షపాతం లేకుండా వ్యవహరించే పోలీసు వ్యవస్థను ఆశిస్తున్నారని పేర్కొన్నారు హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించామని సీఎం తెలిపారు. దీనివల్ల ప్రతి పోలీసు కమిషనర్ తన పరిధిపై ప్రత్యేకంగా దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు. వివిధ రకాల నేరాల నియంత్రణ కోసం హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ట్రాఫిక్ సమస్యలు ప్రస్తుతం కీలక సవాళ్లుగా మారాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సిబ్బందికి శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ప్రధాని అధ్యక్షతన జరిగిన ప్రగతి సమీక్ష సమావేశంలో గుర్తించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణను నక్సలిజం రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలీసుల కృషిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ విభాగానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతానికి పైగా స్కోరు ఇచ్చిందన్నారు. సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయిన డబ్బును తిరిగి ఇప్పించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందని పేర్కొన్నారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులపై సీఎం రేవంత్ రెడ్డి కీలక సమీక్ష నిర్వహించారు. తుమ్మిడిహెట్టి, దిండి, అచ్చంపేట ప్రాజెక్టులపై చర్చించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీపై మహారాష్ట్రతో చర్చలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా అధికారులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మహారాష్ట్రలో ముంపు ప్రభావం, నీటి లభ్యతపై నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.దిండి ప్రాజెక్టుకు ఏడుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీల నీరు కేటాయించాలని, అచ్చంపేట ఎత్తిపోతలకు 0.1 టీఎంసీల నీటిని లిఫ్ట్ చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీశైలం, నార్లాపూర్ నుంచి ఏడులకు అదనంగా 0.6 టీఎంసీల నీరు తరలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పాలమూరు ప్రాజెక్టు నీటికి ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పంప్‌హౌస్‌లు, పంపులు, ఇతర వ్యవస్థల పనులు వెంటనే చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారుఆహార కల్తీని అరికట్టడం, ఔషధాల నియంత్రణ కోసం అమెరికా ఎఫ్‌డీఏ తరహాలో వివిధ శాఖల మధ్య సమన్వయం కల్పించేలా టీ-సేఫ్ విభాగాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చెరువులు, సరస్సులు, ఇతర జలవనరులను పరిరక్షించి పునరుద్ధరించడంలో హైడ్రా కృషికి ప్రజల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణకు కూడా ఈ సంస్థ పనిచేస్తోందన్నారు.హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసు విభాగంలో ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమించిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని సీఎం పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలను సైతం పణంగా పెట్టే పోలీసు సిబ్బంది సంక్షేమం, వారి కుటుంబాల భవిష్యత్తు తనకు అత్యంత ప్రాధాన్యమని తెలిపారు.ఈ సమావేశంలో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్, కర్ణాటక డీజీపీ ఎం.ఏ.సలీం, తమిళనాడు డీజీపీ మహేశ్ అగర్వాల్, పుదుచ్చేరి డీజీపీ షాలినీ సింగ్, లక్షద్వీప్ ఏడీజీపీ బి.శంకర్ జైస్వాల్, కేరళ ఐజీ అజిత బేగం, ఏపీ ఐజీపీ రవికృష్ణ, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్య, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్ తదితరులు పాల్గొన్నారు.ముదిరాజ్ సామాజిక వర్గాన్ని బీసీ--ఏ గ్రూపులో చేర్చే అంశంపై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గురువారం రవీంద్ర భారతిలో జరిగిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన.. ముదిరాజ్‌లు సహా వివిధ కులాల వర్గీకరణ అంశంపై ప్రభుత్వం పక్కా ప్రక్రియను అనుసరిస్తుందన్నారు. బీసీ--డీ నుంచి మరో గ్రూపులోకి మార్చే అంశంపై గతంలో సరైన లెక్కలు లేకపోవడం వల్ల న్యాయస్థానాలు తిరస్కరించాయని గుర్తుచేశారు.

రెబల్స్ సమస్యను పరిష్కరించి, సమన్వయంతో ముందుకెళ్లాలి

స్థానాల సర్దుబాటుపై ప్రధానంగా చర్చించారు. నామినేషన్ల గడువు ముగియడం, ఇప్పటికే కూటమిలోని మూడు పార్టీల నుంచి ఆశావహులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు వేయడంతో సీట్ల పంపకంపై ఇరునేతలు ఏకాభిప్రాయానికి వచ్చారు. నామినేషన్ల ఉపసంహరణ సమయానికి క్షేత్రస్థాయిలో అసంతృప్తిగా ఉన్న ఆశావహులను సమన్వయం చేసుకుంటూ బుజ్జగించాలని ఈ భేటీలో నిర్ణయించారు.రాష్ట్రంలో స్థానిక ఎన్నికలను కూటమి భాగస్వామ్య పక్షాలు అత్యంత సమన్వయంతో ఎదుర్కోవాలని, ఎక్కడా రెబల్స్ సమస్య తలెత్తకుండా సమష్టిగా ముందుకు సాగాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ స్పష్టమైన దిశానిర్దేశం చేసుకున్నారు. ఈ భేటీలో కేవలం సీట్ల సర్దుబాటే కాకుండా, స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు, తాత్కాలికంగా అభ్యర్థుల తుది జాబితా నిలిపివేత పరిణామాలు, రాష్ట్ర ఎన్నికల సంఘం తదుపరి చర్యలపై లోతుగా చర్చించారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ భేటీ ముగిసింది. సీఎం నివాసంలో సుమారు అరగంట పాటు సాగిన ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తలెత్తిన తాజా రాజకీయ పరిణామాలపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యత సంతరించుకుంది. కూటమిలోని మూడు పార్టీల (టీడీపీ, జనసేన, బీజేపీ) మధ్య సీట్ల సర్దుబాటు, నామినేషన్ల అనంతరం క్షేత్రస్థాయిలో నెలకొన్న పరిస్థితులపై నేతలు సమీక్షించారు. ముఖ్యంగా, పలుచోట్ల రెబల్ అభ్యర్థులు బరిలో ఉండటంతో వారిని బుజ్జగించి, నామినేషన్ల ఉపసంహరణ గడువులోగా పోటీ నుంచి తప్పించేలా చూడాలని నిర్ణయించారు.మిత్రపక్షాలు పూర్తి సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎక్కడా ఎలాంటి విభేదాలకు తావివ్వకూడదని ఈ సమావేశంలో దిశానిర్దేశం చేసుకున్నారు. అదేవిధంగా, ఫేక్ వాట్సాప్ గ్రూపుల ద్వారా జరుగుతున్న దుష్ప్రచారంపై కూడా వీరి భేటీలో ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం.రెబల్స్‌గా బరిలోకి దిగుతున్న నేతలకు టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. రెబల్స్‌గా బరిలో దిగితే పార్టీ నుండి సస్పెన్షన్ తప్పదని అన్నారు. స్థానిక ఎన్నికల ప్రచారం, అభ్యర్థుల ఎంపిక, ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థుల ఎంపిక తదితర అంశాలపై పార్టీ ముఖ్యనేతలతో ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెబల్ అభ్యర్థులతో నామినేషన్లు ఉపసంహరింపజేయాలని చెప్పారు. కూటమి నేతలతో సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. బీజేపీ, జనసేన అధికారిక అభ్యర్థులు ఉన్న చోట కూడా రెబల్స్ లేకుండా చూడాలని నేతలను ఆదేశించారు. ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదం పొందాలని, సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని ప్రజలకు వివరించాలని అన్నారు.చెప్పాం.. చేస్తున్నాం అనే నినాదంతో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని చెప్పారు. కూటమి పార్టీలతో మిత్రధర్మం పాటిస్తూ క్షేత్రస్థాయిలో సీట్ల సర్దుబాటు సాఫీగా సాగేలా చూడాలన్నారు. టికెట్లు దక్కని ఆశావహులకు నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు సేవ చేసే మంచి అభ్యర్థులనే ఎంపిక చేయాలని నేతలకు సూచించారు. అంతేకాకుండా కోర్టు తీర్పులను వైసీపీ వక్రీకరిస్తోందని సీఎం చంద్రబాబు అన్నారు. జగన్ లాంటివారు రాజకీయాలకు ప్రమాదం అని హెచ్చరించారు. ఎన్నికలు, అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ పని అంటూ మండిపడ్డారు. గొడ్డలి పార్టీ అరాచకాలను ప్రజలకు చెప్పాలని వైసీపీని ఉద్దేశించి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో టీడీపీ అధ్యక్షుడు, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అభ్యర్థులు, బూత్ స్థాయి కార్యకర్తలతో బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజకీయాల్లో జగన్ లాంటి 'క్రిమినల్ లిటిగెంట్లు' ఉండటం అత్యంత ప్రమాదకరమని వ్యాఖ్యానించారు. తానే విధ్వంసానికి పాల్పడి తానే కోర్టుకు వెళ్లే వికృత ఆలోచనలు జగన్‌కే వస్తాయని చంద్రబాబు విమర్శించారు.వైసీపీని 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ.. అభివృద్ధిని, ఎన్నికలను అడ్డుకోవడమే ఆ పార్టీ పనిగా పెట్టుకుందని చంద్రబాబు మండిపడ్డారు. కేవలం స్థానిక ఎన్నికలనే కాకుండా మెగా డీఎస్సీ, అమరావతి, పోలవరం వంటి కీలక ప్రాజెక్టులను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు వందల సంఖ్యలో పిటిషన్లు వేశారని ఆరోపించారు. ఓటరు జాబితా, బీసీ రిజర్వేషన్లపైనా కోర్టులకు వెళ్లి ఎన్నికల ప్రక్రియను అడ్డుకున్నారని గుర్తుచేశారు. స్థానిక ఎన్నికల్లో జనసేన, బీజేపీలతో సమన్వయం చేసుకుంటూ కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేయాలని చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.తాము మంచి అభ్యర్థులను ఎంపిక చేస్తుంటే వైసీపీ మాత్రం విధ్వంసకారులను బరిలోకి దించుతోందని చంద్రబాబు ఆరోపించారు. బెంగళూరులో కూర్చొని జగన్ విధ్వంస రచనలు చేస్తున్నారని, ఇతర రాష్ట్రాల నుంచి గుండాలను దించేందుకు కుట్రలు పన్నుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారానికి వారం రోజులే సమయం ఉందని, ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలోకి వెళ్లి ప్రజలతో మమేకం కావాలని సూచించారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరిస్తూనే.. వైసీపీ అరాచకాలను, ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని కోరారు. వికృత మనస్తత్వం ఉన్నవారిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని చంద్రబాబు తీవ్ర వ్యాఖ్యలు చేశారు."ఈరోజు టీవీలో చూశాను. మేం రోడ్డు వేస్తే, ఆ రోడ్డును ట్రాక్టర్‌తో దున్నేశారు. ఇది భరించలేక చేస్తున్నారా, లేక ఉన్మాదమో, పైశాచిక

జిల్లాలో ముగిసిన జెడ్పీటీసీ నామినేషన్ల ప్రక్రియ

విజయనగరం, దరువు న్యూస్ ,అక్టోబర్ 23: జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు జరుగుతున్న ఎన్నికల నామినేషన్ల పర్వం ముగిసింది. జిల్లాలోని 27 జెడ్పీటీసీ స్థానాలకు అభ్యర్థుల నుంచి మొత్తం 258 నామినేషన్లు దాఖలయ్యాయి. రోజువారీ నామినేషన్ల వివరాలు, మొదటి రోజు: 20 నామినేషన్లు, రెండో రోజు: 97 నామినేషన్లు, మూడో రోజు (చివరి రోజు): 141 నామినేషన్లు, భారీగా తరలివచ్చిన అభ్యర్థులు: శుక్రవారం నామినేషన్ల దాఖలుకు చివరి రోజు కావడంతో భారీ సంఖ్యలో అభ్యర్థులు, వారి



మద్దతుదారులు నామినేషన్ కేంద్రాలకు పోటెత్తారు. దీంతో జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఆదేశాల మేరకు రిటర్నింగ్ అధికారులు ఈ నామినేషన్ల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు. కాగా, శనివారం నాడు నామినేషన్ల పరిశీలన ప్రక్రియ నిర్వహించనున్నారు.

సరస్ -2026 ప్రారంభం

పాదుపు నుంచి ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు : సెర్ప్ సిఈఓ వాకాటి కరుణ

విజయనగరం, దరువు న్యూస్,అక్టోబరు 23 : అఖిలభారత డ్వాక్రా బజార్ (సరస్ మేళా-2026) శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక బాలాజీ జంక్షన్ సమీపంలోని మాన్సాస్ గ్రౌండ్లో శుక్రవారం సాయంత్రం ఈ ప్రదర్శనను జిల్లా న్యాయమూర్తి ఎం.బబిత, కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, ఎస్పి ఏఆర్ దామోదర్, డిఎల్ఎస్ఏ కార్యదర్శి డాక్టర్ ఎ.కృష్ణప్రసాద్తో కలిసి సెర్ప్ సిఈఓ వాకాటి కరుణ ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో 254 స్టాల్స్ ఏర్పాటు చేయగా, అతిథులంతా ఆ స్టాల్స్ లో ప్రదర్శనకు ఉంచిన వస్తువులను ఆసక్తిగా తిలకించారు. డ్వాక్రా మహిళలు తయారు చేసిన హస్తకళలు, కళాత్మక వస్తువులు, వివిధ పరికరాలు, తినుబండారాలు, దుస్తులు, వస్త్రాలు ఆకట్టుకున్నాయి. కేవలం మన రాష్ట్రం నుంచే కాకుండా, కేరళ, అస్సాం, గుజరాత్ తదితర రాష్ట్రాలనుంచి కూడా మహిళా సంఘాలు ఈ ప్రదర్శనలో పాల్గొంటూ, తమ వస్తువులను, కళాకృతులను ప్రదర్శనకు ఉంచాయి. ఈ సందర్భంగా కళావేదిక వద్ద ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. న్యాయ సేవలపై అవగాహన కల్పించేందుకు, జిల్లా న్యాయసేవాధికార ఆధ్వర్యంలో సరస్లో ఏర్పాటు చేసిన స్టాల్ను కూడా ఈ



సందర్భంగా ప్రారంభించారు. డిఆర్డిఏ పిడి శ్రీనివాస పాణి, ఎపిఈపిడిసిఎల్ ఎస్ఈ ఎం.లక్ష్మణరావు, ఇతర అధికారులు, డిఆర్డిఏ సిబ్బంది, మహిళా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. ఉపాధి కల్పించే స్థాయికి డ్వాక్రా మహిళలు రాష్ట్రంలోని డ్వాక్రా మహిళలు పొదుపు చేసే స్థితి నుంచి, మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగారని సెర్ప్ సిఈఓ వాకాటి కరుణ అన్నారు. సరస్ను ప్రారంభించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో మహిళలు మహాశక్తిగా మారారని చెప్పారు. సుమారు కోటి మంది మహిళలు స్వయం సహాయక సంఘాలుగా బలీయమైన శక్తిగా రూపొందారని, ఇది గర్వకారణమని పేర్కొన్నారు. అందువల్లే వారికి ప్రస్తుతం బ్యాంకులు సులువుగా రుణాలను అందిస్తున్నాయన్నారు. పైడితల్లి అమ్మవారి పండుగ సందర్భంగా ప్రతీఏటా ఇక్కడ సరస్ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు వేదిక మహిళలు తమలోని సృజనాత్మకతను, నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు ఇలాంటి సరస్లు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. వారు తయారుచేసిన ఉత్పత్తులకు ప్రాచుర్యం కల్పించేందుకు, ప్రదర్శనకు ఇక్కడ అవకాశం కలుగుతుందన్నారు. సరస్కు ప్రతీఏటా ప్రజలనుంచి ఆదరణ పెరుగుతోందని చెప్పారు. ఒకప్పుడు ఉపాధి కోసం మహిళలు వెతికేవారని, ఇప్పుడు వారే తోటివారికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకున్నారని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళల ఆర్థిక స్థితి గణనీయంగా పెరిగిందని చెప్పారు. ప్రదర్శనకు ఉంచిన నాణ్యమైన వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా మహిళల నైపుణ్యాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు.

నగర ప్రజలు గర్వించేలా అభివృద్ధి చేస్తా: కోలగట్ల శ్రావణి

(విజయనగరం, దరువు న్యూస్ ప్రతినిధి): తనకు ఒక్క అవకాశం ఇస్తే నగర ప్రజలు గర్వపడేలా విజయనగరాన్ని అభివృద్ధి చేస్తానని వైఎస్ఆర్సీపీ మేయర్ అభ్యర్థి కోలగట్ల శ్రావణి పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆమె 57, 27, 28, 35 వార్డుల్లో సంబంధిత కార్పొరేటర్ అభ్యర్థులతో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తండ్రి, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అడుగుజాడల్లో నడుస్తూ దశాబ్దకాలంగా రాజకీయాల్లో ప్రజలకు అందుబాటులో ఉన్నానని తెలిపారు. గతంలో డిప్యూటీ మేయర్ చేసిన అనుభవం ఉందని, తొలిసారిగా మేయర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు నగర ప్రజలు



మద్దతు ఇవ్వాలని అభ్యర్థించారు. గెలిపిస్తే నగరంలోని మౌలిక సమస్యల పరిష్కారంతో పాటు రోడ్లు, ప్రధాన కూడళ్లు, పాఠశాలలు, పార్కుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుకు వేసి



గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అభ్యర్థులు తాళ్లపూడి వెంకటలక్ష్మి, సిరికి స్వాతి, కాళ్ళకూరి సంతోషి, కొండేటి ప్రకాష్, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు వేయండి.....అసాంఘిక శక్తుల భరతం పడతాం!

(విజయనగరం, దరువు న్యూస్ ప్రతినిధి): విజయనగరంలో పైడితల్లి అమ్మవారి జాతర, ప్రాదేశిక ఎన్నికలను ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అక్టోబర్ 23న వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుంచి గంటస్తంభం, మూడులాంతర్లు, కోట జంక్షన్, లైన్స్ క్లబ్ జంక్షన్ మీదుగా బాలాజీ జంక్షన్, జొన్నగుడ్డి వరకు 600 మంది పోలీసు బలగాలతో భారీ కవాతు నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్లో జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ స్వయంగా పాల్గొని ప్రజలకు ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రజలందరికీ పోలీసు శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికల నిర్వహణకు అడ్డంకులు సృష్టించే అసాంఘిక



శక్తుల తాట తీస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సాధారణ ప్రజలతో పోలీసులు స్నేహపూర్వకంగా వ్యవహరిస్తారని, కానీ చట్ట వ్యతిరేక కార్యకలాపాల పట్ల మాత్రం కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. పండగలు, ఎన్నికలు వరుసగా వచ్చినందున సిబ్బంది రెట్టించిన ఉత్సాహంతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. జిల్లాలోని క్రిటికల్ ప్రాంతాలైన జొన్నగుడ్డి, బాబామెట్ట,



పూల్ బాగ్, వైఎస్ఆర్ నగర్ ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఉంచామని, రాత్రి వేళల్లో గస్తీ కోసం అదనంగా వంద మంది సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ కిరణ్ కుమార్, డీఎస్పీ లక్ష్మణమూర్తి, సీఐలు లీలారావు, చౌదరి, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, నాయుడు, ఆర్ఐలు గోపాల నాయుడు, రమేష్ కుమార్, శ్రీనివాసరావు, ఎస్సైలు, స్పెషల్ పార్టీ, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఎన్ సి సి విద్యార్థుల్లో పోలీసుల 'ఓపెన్ హౌస్' స్ఫూర్తి



(విజయనగరం, దరువు న్యూస్ ప్రతినిధి): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో విజయనగరం పరేడ్ గ్రౌండ్లో గురువారం 'ఓపెన్ హౌస్' కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు ఏఆర్ అదనపు ఎస్పీ పి.కిరణ్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి, ఎన్సీసీ విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, విద్యార్థుల్లో పోలీసు వ్యవస్థ పనితీరుపై అవగాహన కల్పించేందుకే ఈ వేదుక నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఓపెన్ హౌస్లో భాగంగా పోలీసుశాఖ ఉపయోగించే అత్యాధునిక ఆయుధాలు, కమ్యూనికేషన్ వ్యవస్థ, క్లూస్ టీం వేలిముద్రల సేకరణ, బాంబ్ స్క్వాడ్,



డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలను విద్యార్థులకు ఆసక్తికరంగా వివరించారు. ఎస్ఎల్ఆర్, ఇన్సాస్, ఏకే-47, కార్బైన్, మోర్టార్ వంటి వివిధ రకాల తుపాకుల పనితీరును, ట్రాఫిక్ నిబంధనలు, బ్రీత్ అనలైజర్లు, స్పీడ్ గన్ల వినియోగాన్ని చూపించారు. అలాగే మహిళల భద్రత కోసం ఏర్పాటు చేసిన 'శక్తి' యాప్తో పాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై మహిళా ఎస్సై భాగ్యం, సిబ్బంది విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు గోపాలనాయుడు, రమేష్ కుమార్, శ్రీనివాసరావు, ఇతర పోలీసు అధికారులు, పెద్ద సంఖ్యలో ఎన్ సి సి విద్యార్థులు పాల్గొన్నారు.

సరస్ వద్ద సాంస్కృతిక ప్రదర్శనలు



విజయనగరం, దరువు న్యూస్, అక్టోబరు 23 : మాన్సాస్ గ్రౌండ్లోని సరస్ మేళా వద్ద ఏర్పాటు చేసిన కళావేదికపై శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన కళాకారులు తమ ప్రతిభతో వేదికను హోరెత్తించారు. సరస్ జరిగే నవంబరు 2వ తేదీ వరకు ప్రతిరోజూ ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు. మొదటిగా శుక్రవారం సాయంత్రం 4 గంటలకు విజయనగరం తోటపాలెం ఉ టీమ్ వారిచే కోలాట నృత్య ప్రదర్శన, తీన్మార్ కార్యక్రమంతో సాంస్కృతిక ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. అనంతరం మెహర్ లతా మేడం ఉ టీమ్ (మెహర్ మ్యూజిక్ అకాడమీ) ఆధ్వర్యంలో శాస్త్రీయ సంగీత కచేరి, నర్తనశాల డ్యాన్స్ అకాడమీ వారిచే శాస్త్రీయ మరియు జానపద నృత్య ప్రదర్శనలు, శ్రీ భగవతి నృత్యాలయం వారి ఆధ్వర్యంలో ఆకట్టుకునే శాస్త్రీయ నృత్య ప్రదర్శన జరిగింది. రాత్రి 7:30 నుండి 8:30 గంటల వరకు కె.ఎల్.పురం శ్రీ వరాహి డ్యాన్స్ అకాడమీ కళాకారులు తమ నృత్యాలతో అలరించారు. అనంతరం శ్రీ సరస్వతి కళానికేతన్ ఉ టీమ్ వారిచే శాస్త్రీయ మరియు జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించాయి.

పైడితల్లి జాతరలో ఉచిత వైద్య సేవలు

(విజయనగరం, దరువు న్యూస్ ప్రతినిధి): రాష్ట్ర పండుగ శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలకు వచ్చే భక్తుల ఆరోగ్య భద్రత కోసం జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో పటిష్ట ఏర్పాట్లు చేశారు. అక్టోబర్ 26, 27 తేదీల్లో పట్టణంలోని ఆరు ప్రధాన ప్రాంతాల్లో 24 గంటల పాటు ఉచిత ప్రథమ చికిత్సా కేంద్రాలను అందుబాటులో ఉంచుతున్నట్లు జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి జీవనరాణి తెలిపారు. రైల్వే స్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్స్, కోట జంక్షన్, అమ్మవారి ఆలయం ఎగ్జిట్ పాయింట్, గుమ్మి జంక్షన్, కృష్ణాలయం వద్ద ఈ వైద్య కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. వైద్యులు, పారామెడికల్ సిబ్బందితో మూడు షిఫ్టుల్లో నిరంతరం సేవలు అందిస్తారని పేర్కొన్నారు. డిప్యూటీ డీఎంహెచ్ఓ సూర్యనారాయణ, డీఎస్ఓ రఘువంశీ ఈ కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తారని, విధుల్లో ఉన్న సిబ్బందికి ఎలాంటి సెలవులు మంజూరు చేయలేదని స్పష్టం చేశారు. భక్తులు అత్యవసర పరిస్థితుల్లో ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి: ఎమ్మెల్యే అదితి గజపతిరాజు







(విజయనగరం, దరువు న్యూస్ ప్రతినిధి): విజయనగరం నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు శుక్రవారం వివిధ డివిజన్లలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. తోటపాలెం రామాలయం జంక్షన్, రంజని థియేటర్ సమీపంలోని ఎల్లమ్మతల్లి గుడి ప్రాంతం, ధర్మపురిలో నిర్వహించిన బహిరంగ సభల్లో ఆమె ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కూటమి తరఫున పోటీ చేస్తున్న టీడీపీ మేయర్ అభ్యర్థి, కార్పొరేటర్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, మేయర్ అభ్యర్థి అవనాపు భార్గవి, కార్పొరేటర్ అభ్యర్థులు ద్వాదశి సుమతి, ముక్కముల ఉమా, గురాన రాధిక, ఎం.సుజాత, కరణం సూర్యతేజ, కరణం శ్రీధర్, దేవరాపల్లి రామలక్ష్మి, గేదెల సతీష్ కుమార్, రాజపాత్రుని రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించి నగరాభివృద్ధికి తోడ్పడాలి: ఎమ్మెల్యే అదితి గజపతిరాజు



(విజయనగరం, దరువు న్యూస్ ప్రతినిధి): విజయనగరం నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్థానిక ఉల్లివీధిలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్, రోటరీ క్లబ్, రోటరీ క్లబ్ సెంట్రల్, క్రెడాయ్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులతో సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు ప్రసంగించారు. కూటమి మద్దతుతో పోటీ చేస్తున్న మేయర్ అభ్యర్థి అవనాపు భార్గవి, కార్పొరేటర్ అభ్యర్థులందరినీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూటమి అభ్యర్థుల విజయంతో విజయనగర సమగ్రాభివృద్ధికి వ్యాపార, ప్రముఖ సంఘాల ప్రతినిధులు తమవంతు తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ అభ్యర్థి అవనాపు భార్గవితో పాటు పలు సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

భోగాపురం ఎంపీపీ అభ్యర్థిగా మట్టా ఇందుమతి నామినేషన్

(భోగాపురం, దరువు న్యూస్ ప్రతినిధి): భోగాపురం మండల పరిషత్ అధ్యక్ష (ఎంపీపీ) అభ్యర్థిగా జనసేన పార్టీకి చెందిన మట్టా ఇందుమతి నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో భాగంగా గుడెపువలస ఎంపీటీసీ అభ్యర్థిగా ఆమె శుక్రవారం తన నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనకు ఎంపీపీ అభ్యర్థిగా అవకాశం కల్పించిన స్థానిక ఎమ్మెల్యే లోకం మాధవికి, జనసేన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎంపీపీగా పనిచేసిన అనుభవంతో భోగాపురం మండలాన్ని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు కాకర్లపూడి శ్రీనివాసరాజు, యువ నాయకుడు మట్ట అయ్యప్ప రెడ్డి, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రమేష్ అన్నా.. గెలిచేది నువ్వే..



మార్నింగ్ వాకర్స్‌తో రమేష్ గౌడ్ మాటామంతీ..

అనంతపురం నగరంలోని హౌసింగ్ బోర్డ్‌లో ఉన్న చిల్డ్రన్స్ పార్క్‌లో ఉదయాన్నే మార్నింగ్ వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్ పార్క్‌కు వచ్చి, అక్కడ ఉదయం నడకకు వచ్చిన సీనియర్ సిటిజన్లు, మార్నింగ్ వాకర్లతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. అనంతపురం నగరాభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి వైసీపీ అభ్యర్థులకు అండగా నిలవాలని రమేష్ గౌడ్ కోరారు. మేయర్‌గా గెలిస్తే ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, నగర సమస్యలపై ప్రాధాన్యతతో పని చేస్తానని ఆయన తెలిపారు. పార్క్‌లో వాకింగ్ చేస్తున్న పెద్దలు, యువకులు, స్థానికులతో మాట్లాడే అవకాశం దొరకడం సంతోషంగా ఉందన్నారు. నగరంలో మౌలిక సదుపాయాలు, పార్కుల అభివృద్ధి, పరిశుభ్రత, తాగునీరు, రోడ్లు వంటి అంశాలపై ప్రజలు వెల్లడించిన అభిప్రాయాలకు విలువిస్తానని ఆయన చెప్పారు. అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల్లో వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌కు, అలాగే 62 డివిజన్లలో పోటీ చేస్తున్న వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని ఆయన ఓటర్లను కోరారు. వైసీపీ అభ్యర్థులు గెలిస్తే నగర అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా సాగుతాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. రమేష్ గౌడ్ ప్రజలతో నేరుగా మాట్లాడే శైలికి స్పందిస్తూ, సీనియర్ సిటిజన్లు నగర సమస్యలపై తమ సూచనలు అందించారు.

- నువ్వు టెన్షన్ పడాల్సిన అవసరం లేదు
- 16వ డివిజన్లో ప్రజల నుంచి వైసీపీకి పెద్ద ఎత్తున మద్దతు
- ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి రమేష్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల ధీమా

అనంతపురం, అక్టోబర్ 23, దరువు న్యూస్ :

అనంతపురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో 16వ డివిజన్లో వైసీపీకి ప్రజల నుంచి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. 'రమేష్ అన్నా.. గెలిచేది నువ్వే.. నువ్వు టెన్షన్ పడాల్సిన అవసరం లేదు' అంటూ ప్రజలు వైసీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ గౌడ్‌కు, 16వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి పి.కోనమ్మకు తమ విశ్వాసాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, కార్పొరేటర్ అభ్యర్థి పి.కోనమ్మ 16వ డివిజన్ పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, రమేష్ గౌడ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు ప్రజలను అభ్యర్థించారు. స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలపై కూడా అభ్యర్థులు చర్చించారు. డివిజన్ లోని ప్రజలు మాట్లాడుతూ.. వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ గెలిచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, అందుకే ఆయన ఎలాంటి టెన్షన్ పడాల్సిన అవసరం లేదని ధీమా వ్యక్తం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ అభ్యర్థులను గెలిపించడమే తమ బాధ్యత అని పేర్కొన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో మాజీ డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, వైసీపీ నాయకుడు బండి శ్రీకాంత్, వాసగిరి నాగు, లక్ష్మన్న, భార్గవ్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా కార్యకర్తలు గడపగడపా తిరిగి, ఓటర్లను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్నారు.

అనంత నగరాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే వైసీపీని గెలిపించాలి : మేయర్ అభ్యర్థి సి.రమేష్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రహీమ్ ఖాద్రి మస్జీద్ (ఖబ్రస్తాన్), నూరని మస్జీద్‌ల సమీపంలో వైయస్సార్ సీపీ మేయర్ అభ్యర్థి సి.రమేష్ మైనార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనతో పాటు కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వైఎసఆర్సిపి హయాంలో ముస్లిం మైనార్టీలకు జరిగిన మేలును వివరించారు. అనంతపురం నగరాన్ని మళ్లీ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలంటే వైఎసఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఫయాజ్, వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైస్సార్సీపీ రాష్ట్ర సెక్రటరీ గౌస్ బేగ్, రాష్ట్ర మైనారిటీ విభాగం సెక్రటరీ నదీమ్, మైనార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



వైసీపీ లీగల్ విభాగం నాయకులు నీరజా ఆధ్వర్యంలో తమ నివాసం వద్ద ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ అభ్యర్థి సి.రమేష్, అహుడా మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, మాజీ డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు మీసాల రంగన్న, మాజీ వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, రాయలసీమ బలిజ సంఘం గౌరవ అధ్యక్షుడు బళ్లారి వెంకట రాముడులతో పాటు ముఖ్య నాయకులు, లీగల్ సెల్ నాయకులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వంలో మనం చేసిన అభివృద్ధిని, ప్రస్తుతం జరుగుతున్న అరాచక పాలనను గురించి ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి మేయర్ అభ్యర్థి సి.రమేష్‌తో పాటు కార్పొరేటర్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.







పామిడిలో రేపు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వైద్యులచే పరీక్షలు

పామిడి, అక్టోబర్ 23, దరువు న్యూస్ :





లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 25న ఆదివారం పామిడిలోని వాసవి కళ్యాణ మండపం (అమ్మవారి శాల)లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు క్లబ్ జోనల్ చైర్మన్, ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, క్లబ్ అధ్యక్షుడు పట్రా శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బెంగళూరులోని శంకర కంటి ఆసుపత్రికి చెందిన నేత్ర వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొని కంటి చూపు మందగించిన వారికి పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించిన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. శస్త్రచికిత్సలకు ఎంపికైన వారిని ఆసుపత్రి ప్రత్యేక బస్సుల్లో బెంగళూరుకు తీసుకెళ్లి, చికిత్స అనంతరం తిరిగి తీసుకువస్తారని నిర్వాహకులు తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు రెండు, పాస్‌పోర్టు సైజు ఫొటోలు రెండు వెంట తీసుకురావాలని సూచించారు. పామిడి మండలంతోపాటు పరిసర మండలాల ప్రజలు ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు కోరారు.

ప్రచారంలో దూకుడు పెంచిన ఎమ్మెల్యే దగ్గుపాటి

కూటమి అభ్యర్థుల తరఫున విస్తృతంగా ప్రచారం

- ప్రచారంలో పాల్గొన్న మేయర్ అభ్యర్థి రాజేష్ సతీమణి స్నేహలత, అభ్యర్థులు

అనంతపురం, అక్టోబర్ 23, దరువు న్యూస్ :




జగన్‌రెడ్డి నేతృత్వంలోని వైసీపీ గొడ్డలి పార్టీ గత ఐదేళ్ల పాలనలో ఎక్కడా ఎలాంటి అభివృద్ధి చేయకుండా, ఇప్పుడు ఎన్నికలు జరగకుండా కుట్రలు చేస్తోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కూటమి అభ్యర్థుల తరుపున ఆయన ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. శుక్రవారం రోజు నగరంలోని పలు ప్రాంతాల్లో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మేయర్ అభ్యర్థి రాజేష్ సతీమణి స్నేహలతతో కలిసి 9వ డివిజన్ టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి నాగరత్న, 10వ డివిజన్ అభ్యర్థి రెడ్డిశ్వరి, 11వ డివిజన్ అభ్యర్థి కంఠాదేవి, 14వ డివిజన్ అనసూయమ్మల తరఫున కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. జగన్ ప్రభుత్వ వైఫల్యాలను, కూటమి సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించారు.మా కాలనీల్లో అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని ప్రజలే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కూటమికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఐదేళ్ల దుర్మార్గపు పాలనలో ఎక్కడా ఎలాంటి అభివృద్ధి చేయని జగన్ పార్టీ, ఇప్పుడు ఓటమి భయంతో ఎన్నికల ప్రక్రియను అడ్డుకోవాలని చూస్తోందన్నారు. ఎన్నికల్లో ఉద్దేశపూర్వకంగా ఘర్షణ వాతావరణం సృష్టించడమే కాకుండా, పోలింగ్ జరగకుండా న్యాయపరమైన, రాజకీయపరమైన కుట్రలు చేస్తోందన్నారు. కానీ ఎన్నికల కమిషన్ నవంబర్ 1వ తేదీన ఎన్నికలు నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేసింది, ప్రజలు ఓటు ద్వారా జగన్‌కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత రెండున్నరేళ్లగా కూటమి ప్రభుత్వం చేసిన ప్రజాహిత కార్యక్రమాలు, మౌలిక వసతుల కల్పనే మా నినాదమన్నారు. గత 25 ఏళ్లగా ఏ ప్రభుత్వాలు పట్టించుకోని స్థానిక కాలనీల సమస్యలను సైతం మేము అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలోనే పరిష్కరించామన్నారు. ప్రజలంతా ఆలోచించి కూటమి అభ్యర్థులకు ఓటు వేస్తేనే డివిజన్ల వారీగా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా ఇక్కడ బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ గెలిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో దశాబ్దాలుగా వేధిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను కచ్చితంగా పరిష్కరించి తీరుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెబుదాం

- నగరాన్ని నాశనం చేసేందుకే బీజేపీ ఎత్తుగడలు
- కూటమి ప్రభుత్వ ఆపద్ధపు హామీలను నమ్మకండి
- అనంతపురం నగరాన్ని కాపాడుకుందాం..
- వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్, సీపీఐ నాయకులు

అనంతపురం, అక్టోబర్ 23, దరువు న్యూస్ :



కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెబుదామని అనంతపురం నగర మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, సీపీఐ నాయకులు జగదీష్, జాఫర్‌లు అన్నారు. శుక్రవారం సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. 2024 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నగరంలో మేయర్, ఎంపీ, ఎమ్మెల్యేలు మూడు ముక్కలాటాడుతూ నగరాన్ని నాశనం చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కోవిడ్, వరదలు వచ్చినప్పటికీ సంక్షేమం ఎప్పటికీ ఆగలేదన్నారు. ప్రజల ఓట్లతో గెలిచి సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వ నాయకులు పక్కన పెట్టారన్నారు. నగర ప్రజలందరూ కలిసి కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పే రోజు వచ్చిందన్నారు. సీపీఐ, సీపీఎం, వైసీపీ కలిసి అనంతపురం నగరాన్ని కాపాడుకుందామన్నారు. ఢిల్లీ గర్వానికి.. అనంతపురం ఆత్మవిశ్వాసానికి జరుగుతున్న పోరాటం ఇది అన్నారు. బిజెపి ప్రభుత్వం అనంతపురం నగరాన్ని తమ చేతుల్లోకి తీసుకోవాలని చూస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లలో అనంతపురం నగరాన్ని నాశనం చేసిందన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎన్నికల ముందు ధర్మవరం నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను పక్కనపెట్టి.. మళ్లీ మోసం చేసేందుకు అనంతపురానికి కొత్త హామీలు తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. డంపింగ్ యార్డ్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అని అబద్ధపు హామీలు ఇచ్చి అనంత నగర ప్రజలను మోసం చేయొద్దని సూచించారు. అనంతపురం నగర ప్రజల రుణం తీర్చుకునేందుకు వైసీపీ మేయర్ అభ్యర్థిగా తనకు నియమించి నందుకు సంతోషంగా ఉందని తెలిపారు.

అనంతరం సీపీఐ నాయకులు జగదీష్ తదితరులు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోలీసులు అడ్డం పెట్టుకుని నామినేషన్ వేయకుండా ఏవిధంగా చేస్తున్నారో రాష్ట్ర ప్రజలందరూ చూస్తూనే ఉన్నారన్నారు. మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. ఏవిధంగా ఉంటుందో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తెలుసుకోవాలన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద గంజాయి, రౌడీలను పెట్టించి నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన వారిపై దాడులు చేయడం తగదన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిపితే.. కూటమి ప్రభుత్వం ఓడిపోతుందన్న భయంతో వైసీపీ, సీపీఐ, సీపీఎం నాయకులు నామినేషన్ వేయనీకుండా చేస్తున్నారన్నారు. టీడీపీ నాయకులు చేస్తున్న అరాచకాలను చూసిన ప్రజలు వారికి ఓటు వేయరన్న ఉద్దేశంతోనే బిజెపి అభ్యర్థిని ఇక్కడ పెట్టారని, అయితే ప్రశాంతతకు మారుపేరైన అనంతపురం నగరాన్ని కుల, మత కల్లోలాలు సృష్టించేందుకే బీజేపీ అభ్యర్థిని ఇక్కడ పెట్టారన్నారు. అన్ని పార్టీల నాయకులంతా ఏకతాటిపై ఉంటూ బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. సమష్టి కృషితో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్‌తోపాటు 60 వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థులు, 2 సీపీఐ, సీపీఎం కార్పొరేటర్ అభ్యర్థులను కూడా గెలిపించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు నారాయణస్వామి, మల్లికార్జున, రాజారెడ్డి, శ్రీరాములు, రాజేష్ గౌడ్, కృష్ణుడు, లింగమయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



46వ డివిజన్‌లో సైకిల్ స్పీడు..

అనంతపురం, అక్టోబర్ 23, దరువు న్యూస్ :

నగరపాలక సంస్థ పరిధిలోని 46వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కురుబ చిట్రా జానకి ప్రచారం జోరుగా సాగుతోంది. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ.. ఈసారి తనతోపాటు మేయర్ అభ్యర్థి అయిన అజేష్ యాదవ్‌ను ఆశీర్వదించాలని వేడుకుంటోంది. అనంతపురం నగరం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ఓటర్లకు వివరిస్తూ వచ్చారు. కావున ప్రజలు 'సైకిల్ గుర్తుకు, 'కమలం' గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

49వ డివిజన్‌లో వైసీపీ అభ్యర్థి హరిఫా ప్రచారం

అనంతపురం, అక్టోబర్ 23, దరువు న్యూస్ :



అనంత పురం నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో 49వ డివిజన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి హరిఫా ప్రచారంలో దూసుకుపోతున్నారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలు ప్రజల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తామని, అందుకు తనకు ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి కార్పొరేటర్‌గా పోటీ చేస్తున్న తనతోపాటు మేయర్ అభ్యర్థి సి.రమేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతపురం నగరం అభివృద్ధి చెందాలంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని హరిఫా తెలిపారు. ప్రచారంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఖాదర్ బాషా, గుజ్జల నల్లప్ప, గుజ్జల లక్ష్మణ్ కుమార్, సందీప్, ఓబుళపతితోపాటు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

Editor, Prblished and Owned by YENUMULA KULLAYAPPA, Published for D.No. 5-76, Bhanukota, Sri Satya Sai - 515621, Printed from Jai Sriram Publications D.No. 1-3-241, Rangaswamy nagar, Ananthapuramu 515001, EDITOR : YENUMULA KULLAYAPPA Mobile : 94940 39030.